# ఇటుకల బట్టిలో బుగ్గే అవుతున్న బాల్యం.

- మైనర్ బాలుర బాలికలతో వెట్టి చాకిరి
- నాకు రాజకీయ నాయకుల హస్తం ఉంది నన్ను ఎవరు ఏమి చేయలేరు
- బాల కార్మికుల నిబంధనలను తుంగలో తొక్కి పనిచేస్తున్న బట్టి యజమానులు
- పర్యావరణ కాలుష్యంతో ప్రజలు అనారోగ్య సమస్యలకు గురవుతున్న పట్టించుకోని వైనం
- అనుమతుల పేరిట అరాచకాలు



ఏప్రిల్ 01( జనసముద్రంన్యూస్ చింతపల్లి)
చింతపల్లి మండలంలో జి ఎస్ ఆర్, ఇటుకల బట్టిలో ఎండలో పిల్లలతో పని చేయిస్తూ లాభాన్ని అర్జిస్తున్న యజమాన్యం.పలు ప్రాంతాల్లో ఇటుక బట్టీల నిర్వహణ వల్ల పర్యావరణ కాలుష్యం, అనారోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయి. చత్తీస్ గాడ్, ఒడిశా ,బీహార్ ,ఒరిస్సా, మహారాష్ట్ర రాష్ట్రాల నుండి ఇటుక బట్టీల యజమానులు బాల కార్మికులని కాంట్రాక్టు పద్ధతిన మైనర్ బాలుర బాలికలను అజ్ఞానం లోకి నెట్టుతున్నారు.
చదువుకోవాల్సిన వయసులో ఇటుక బట్టీలలో బాల్యం బుగ్గి పాలవుతుంది.
పర్యావరణ కాలుష్యంతో అనేక అనారోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయి. నల్గొండ జిల్లా చింతపల్లి మండలం విరాట్ నగర్ కాలనీ సమీపంలో గొల్లపల్లి ,ఉమాపురం గ్రామాల రెవెన్యూ పరిధిలో ఇటుక బట్టీల నుంచి వెలువడే బూడిద గాలికి ఇళ్లలో చేరి, ప్రజలు అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. కుర్మపల్లి,విరాట్ నగర్, సాయి రెడ్డిగూడెం, మోదుగుల మల్లె పెల్లి, పీకే మల్లేపల్లి, కిష్టరాయనపల్లి, గ్రామస్థులకు రోడ్డుపై నుండి వెళు్తంటే ఇటుక బట్టీల నుండి వెలుపడే పొగ గాలి దుమ్ము వలన అనేక ఆరోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయి. వీటిని తక్షణమే తొలగించాలని పలు గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.
మండలంలో అనుమతుల పేరిట 6 ఇటుక బట్టీలకు అడ్డు అదుపు లేకుండా పోయింది.ఇతర రాష్ట్రాల నుండి ఇటుక బట్టీల యజమానులు ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులను తీసుకువచ్చి, వారి పిల్లలను సైతం పనిలో పెట్టుకుంటున్నారు. దీని వల్ల బాల కార్మికుల సమస్య పెరుగుతోంది.ఇది చట్టా విరుద్ధమైన ఇటుక బట్టీల యజమానులకు చెవికెక్కని వైనం. స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, కొంతమంది విలేకరుల అండదండలు అధికారుల అండదండలు మెండుగా ఉన్నట్టు ఊహగానాలు వెలువడుతున్నాయి.
దీనిపై అధికారుల సరైన స్పందన లేకపోవడం పలు గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
ఈ సమస్యలను పరిష్కరించడానికి సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకొని బాల కార్మికులనుకాపాడాలని, ఇటుక బట్టీల నిర్వహణకు కఠిన నియంత్రణలు అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు .

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram